నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
ఆదివారం | నవంబర్ 03. 2024 | www.navatelangana.com

సామాజిక న్యాయాన్ని అమలు చేయని సీఎం

- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్
- జీవో 29 రద్దు చేయాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో ఏడవ హామీ సామాజిక న్యాయం అమలు చేయడం లేదని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రం లో ని సీఐటీయూ కార్యాలయంలో బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లో రెండు శాతంకి మించి పేదలు లేని అగ్రకుల ప్రజలకు విద్యా ఉద్యోగాలలో సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించి పేదలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీల హక్కులను కాల రాసిందని సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏడవ గ్యారెంటీ సామాజిక న్యాయమని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామినేటెడ్ పోస్టులతో పాటు గ్రూప్ వన్ ఉద్యోగాలలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులను దగా చేయడానికి తీసుకు వచ్చిన జీవో 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులపై లాఠీ ఝు పించి నియంత పాలనకు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు . ఈనెల 6నుండి ప్రారంభించబోయే సమగ్ర కుటుంబ సర్వే నివేదిక తోపాటు రాష్ట్రంలోని అన్ని కులాల జనాభా లెక్కలను డిసెంబర్ మొదటి వారం నాటికి బహిరంగంగా ప్రకటించి, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల తో పాటు. రాజకీయ,విద్య, ఉద్యోగ, ఉపాధి, పాలన రంగాలలో జనాభా దామాషా నిష్పత్తిన బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వాన్నికోరారు. లేని ఎనియెడల బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన నాయకులు వీరేష్ రజక, గొ డుగు నరసింహులు, గోపాల్, సురభి విజయ్ కుమార్, గండిడు వెంకటేష్, నరసింహులు, శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల కురుమయ్య, లింగంపేట్ శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బీమ్ రాజ్,, రామస్వామి,మల్లెబోయినపల్లి గోపాల్, కావలి రాములు, శ్యామ్, మక్తల్ సునీల్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

జనాభా కులగణనను స్వాగతిస్తున్నాం

- ముస్లింలు వివరాలను నమోదు చేసుకోవాలి
- మిల్లి మహజ్ మహబూబ్‌నగర్ ప్రతినిధులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వం జనాభా సమగ్ర కుటుంబ కులగణన సర్వే చేపట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు మిల్లిమహజ్ మహబూబ్నగర్ ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సామాజిక న్యాయం దిశగా కులగణన సర్వే అభినందనీయమన్నారు. అరబ్బులు, సయ్యద్ లు, మొఘలులు, పఠాన్ లు, ఖాన్లు వంటి ముస్లిం తరగతులు కూడా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నందున వారిని బీసీ-ఈ జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సర్వేలో జిల్లాలోని ముస్లింలు తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాల నమోదులో బీసీ-ఈ వర్గానికి చెందిన వారు కచ్చితంగా బీసీ- ఈ అని పొందుపరచాలని కోరారు. ఈ సర్వేపై ముస్లిం సమాజంలో మిల్లిమహజ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈనెల 8న మహబూబ్నగర్ లో బీసీ కమిషన్ పర్యటిస్తున్నదని, బీసీ-ఈ రిజర్వేషన్లను 10 శాతానికి పెంచాలని కమిషన్ దృష్టికి అన్ని రాజకీయ పార్టీలు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సర్వేపై మరింత సమాచారం కోసం మార్కెట్ రోడ్డు లోని మిల్లిమహజ్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో మిల్లి మహజ్ చీఫ్ ప్యాట్రన్ ఖాజ ఫయా జుద్దీన్ అన్వర్ పాషా,, కన్వీనర్లు తఖీ హుస్సేన్, ఖుద్దూస్ బేగ్ ప్రతి నిధులు హాఫీజ్ ఇద్రీస్, అబ్దుల్లా సున్నీ, ఆమీర్, మహ్మద్ హకీం పాల్గొన్నారు.

68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయిపోటీలలో పాట్లావత్ సిద్దు ప్రతిభ



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలం పలుగుట్ట గ్రామపంచాయతీకి చెందిన విద్యార్థి రాత్లా వత్ సిద్దు టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ కాలేజీ గద్వాలలో ఇంటర్మీ డియట్ ఎంపీసీ ఫస్టియర్ చదువుతున్నా విద్యార్థి.68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచారు.నవంబర్ 6 న ఉత్తర్‌ప్రదేశ్ - బారిల్లీ లో జరగ బోయే యూ-17 వాలీబాల్ నేషనల్ టీంకు సెలెక్ట్ కావడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ .కే. రాజు పేట,అనిత,భరత్, విద్యార్థి తల్లిదండ్రులు , గ్రామస్తులు ఉన్నారు.

ఉచిత క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని డాక్టర్ వివేక్,గ్యాస్ట్రో,లివర్... వైద్య నిపుణుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.శిబిరంలో కడుపులో మంట, ఉబ్బరం,పేగు సంబంధిత వ్యాధులు,అల్సర్, కడుపునొప్పి, చాతిమంట, వాంతులు, విరో చనాలు, పసిరికలు, బలబద్ధకం సంబంధించిన సమస్యలతో బాధపడు తున్న వారందరికీ ఉచిత పరీక్షలు.. జనరల్ చెకప్ ఉంటుందని తెలిపారు. ఈ ఉచిత క్యాంప్‌ను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ రామకృష్ణ తెలిపారు.


కేబుల్ వైర్లు దొంగ పట్టివేత

నవ తెలంగాణ- మిడ్జిల్

కేఎల్ఐ కాల్వ పోటీ గత కొన్ని రోజుల నుండి కేబుల్ వైర్లు, మోటర్లు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లడంతో రైతులు ఎంతో ఇబ్బందులకు గురైతుండేవారు . మండల కేంద్రంలో శనివారం కెనాల్ వైపు గల పంట పొలాల్లో ఒక వ్యక్తి వైరు దొంగతనం చేసి అందులోని రాగి తీసుకోని అమ్ముకుందం అని తీసుకెళ్తుండగా కొంతమంది రైతులు పట్టుకుని పోలీసులకి అప్పగించారు. రైతులు ఫిర్యాదు చేశారు. అచ్చంపేట గ్రామానికి చెందిన సంపంగి అలియాస్ గణేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

బెల్ట్ షాపులలో మద్యం అమ్మితే చర్యలు

నవతెలంగాణ- నవాబ్‌పేట



బెల్ట్ షాపులలో మద్యం అమ్మినవారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై విక్రమ్ అన్నారు.మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామంలో భారీగా నిల్వ ఉంచిన మద్యాన్ని నవాబ్ పేట పోలీ సులు పట్టుకున్నారు.మద్యం పట్టుబడ్డ కేసు సంబం దించిన వివరాలను ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామానికి చెందిన గుడిపల్లి అశోక్ తన కిరాణం షాపులో 74,281 వేల రూపాయల విలువైన బీర్లు, విస్కీ బాటిల్ లను అమ్ము తున్న సందర్భంగా తమ సిబ్బంది అక్కడికి వెళ్ళి మద్యం స్వాధీనం చేసుకుని కిరాణం షాపు యజమాని అశోక్ పై కేసు నమోదు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులలో మద్యం అమ్మినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మైనార్టీల అభివృద్ధికి రిజర్వేషన్లు తప్పనిసరి

- అల్ ఫైజ్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మైనార్టీల అభివృద్ధికి రిజర్వేషన్లు తప్పనిసరి అని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా అన్నారు. జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి అనేక దశాబ్దాలు గడిచినా నేటికి ముస్లిం మైనార్టీలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయారని అన్నారు. దేశంలో ముస్లింల వెనుకబాటుతనాన్ని సచార్ కమిటీ తమ నివేదికలో వెల్లడించి ందన్నారు. జనాభా ప్రకారం అన్ని రాజకీయ, ఆర్థిక, సామాజిక, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు వారి వ్యక్తిగత రక్షణ, మాతృబాషలో విద్య, ఉర్దూభాష విస్తరణ, అభివృద్ధి, వివిధ బోర్డుల్లో, యూనివర్సిటీల్లో సరైన అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముస్లిం మైనార్టీలకు అన్యాయం జరగకుండా సచార్ కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి మహ్మద్ యాఖూబ్ పాల్గొన్నారు.

పెరిగిన కూరగాయల ధరలు

- తినాలేం..కొనలేం
- ఎట్లా కొనాలి.. ఏమి తినాలి..
- సంతలో భగ్గుమన్న కూరగాయలు ధరలు

నవ తెలంగాణ- బాలానగర్

టమాట,పచ్చిమిర్చి,బీరకాయలు,క్యారెట్,కాకరకాయలు,సొరకాయలు. బెండకాయలు. చిక్కుడు కాయ, ఉల్లిగడ్డల. ఆలుగడ్డలు అల్లమెల్లిగడ్డ ధర పెరగడంతో రైతులు అనేక ఇబ్బందులు పడు తున్నారు.బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్న మిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సహితం కూరగాయలు కొనటానికి అనేక ఇబ్బం దులు పడుతూ 250 గ్రాములకు మాత్రమే పరిమిత మైతున్నారు.చికెన్,మటన్, చేపల ధరలు విపరీ తంగా





పెరగటంతో సామాన్యమైన ప్రజలు కొనలేక తినలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. దసరా, దీపావళి పండుగను కూడా అరకొర వసతులతో పండుగలను జరుపుకున్నారు.రైతులు సాగుచేసిన పంటలు పండగ పోవడంతో పండక పోవటంతో గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పండగ అయి పోయింది పదండి పట్నానికి. హైదరాబాదు నగ రంలో కూలీనాలి చేసుకునే మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా వాసులు పండగ అయిపోయింది పదండి పట్నానికి అంటూ పరుగులు తీస్తున్నారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా పాడైపోవటంతో పంటలు లేకపోవడంతో కూరగాయల దిగుమతి లేక పోవటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువగా ఆంధ్ర నుండి కూర గాయలు తెలంగాణకు అక్కడి దళారులు ఎగుమతి చేస్తుంటారు. తెలంగాణ.ఆంధ్ర ప్రదేశ్ లో భారీగా వర్షాలు పడటంతో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా పాడైపోవడంతో మధ్య దళారులు కూరగాయలకు ధరలను పెంచేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.

జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావ డానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృ తంగా ప్రచారం చేయాలన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలునిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చుని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు వరి కొనుగోలులో భాగస్వాములు కావాలి

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలోని రైస్ మిల్లర్లు వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములై సహకరించాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఎన్. ఐ.సి సమావేశ మందిరం లో రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించి ధాన్యం కేటాయింపు,బ్యాంక్ గ్యారంటీ గురించి మిల్లర్లకు వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కేటా యింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ పౌర సరఫరాల శాఖ డి.ఎం.కు సమర్పించాలని అన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. పౌర సరఫ రాల కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి జి. ఓ 27 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటు వంటి బకాయిల చరిత్ర లేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయిలు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని అన్నారు.ప్రభుత్వం మిల్లర్ల సంక్షేమం దృష్ట్యా మిల్లింగ్ చార్జీలను సన్న రకం కు 40 శాతం,దొడ్డు రకం కు 30 శాతం పెంచినట్లు తెలిపారు.మిల్లర్ లు ప్రభుత్వ ధాన్యం 50 శాతం మిల్లింగ్ చేస్తేనే ప్రైవేట్ ధాన్యం 50 శాతం మిల్లింగ్ చేయుటకు అనుమతి నివ్వడం జరుగుతుందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు నెం. 25 జారీ చేసినట్లు తెలిపారు. మిల్లర్ లు సి.ఎం.అర్ డెలివరీ పూర్తి చేసిన వెంటనే బ్యాంక్ గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు .



పేదల భవిష్యత్తు కోసమే కుటుంబ సర్వే

- 100 తప్పిదాలు తప్పించుకునేందుకే కేటీఆర్ పాదయాత్ర
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణలో చేపట్టిన కాంగ్రెస్ మూడవ ప్రజా ప్రభుత్వం పేదల ఆర్థిక సామాజిక రాజకీయ భవిష్యత్తు కోసమే కుటుంబ సర్వే చేస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణంలో ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సర్వే పై జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన అన్ని అనుబంధ సంఘాల నాయకులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి అధ్యక్షతన నిర్వహించారు. దేవరకద్ర ఎమ్మెల్యే దేవర కాదు జడ్చర్ల అనిరుద్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ తో కలిసి సమావేశంలో ప్రసంగించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలోని కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం ఆదేశాల మేరకు తెలంగాణలో పేద ప్రజల ఆర్థిక సామాజిక రాజకీయ అంశాలపై సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నట్లు వారు వెల్లడించారు. నవంబర్ 6 తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే ఈ సమగ్ర సర్వేలు 85 వేల ప్రభుత్వ ఉద్యోగులు ప్రత్యక్షంగా పాల్గొం టున్నారని తెలిపారు. కాంగ్రెస్ తరపున అన్ని కుల సంఘాలను భాగస్వాములను చేస్తూ ఈ సర్వే విజయవంతం చేసేందుకు అందరు తమ వంతుగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పై ప్రజలలో గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కుట్రలుపడే అవకాశం ఉందని అనుమాన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజ లంతా సంతోషంగా ఉన్న ఈ సమయంలో కేటిఆర్ తన పాలనలో చేసిన 100 తప్పిదాలను తప్పించుకునేందుకు పాద యాత్ర డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. వొంగి దండాలు పెట్టిన ప్రజలు వారి నమ్మి అవకాశం లేదన్నారు. మా రాష్ట్ర ముఖ్యమంత్రిపై బీజేపీఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేసిన విమ ర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముందు తన పార్టీలో తన ఏ గౌరవం ఉందో తెలుసుకొని ఇతర పార్టీల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ కార్యదర్శి వినోద్ కుమార్ మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఎస్ పి వెంకటేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ బి అనిత పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు..

బాలికపై వృద్ధుడు అత్యాచారం కేసు నమోదు

- డీఎస్పీ శ్రీనివాస్ విచారణ

నవతెలంగాణ - తిమ్మాజీపేట

కాటికి దగ్గరైన 62 ఏళ్లవృద్ధుడు బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన దారుణ ఘటన నాగర్కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలో చోటు చేసుకున్నది. సీఐ కనకయ్య గౌడ్ తెలి పిన వివరాలు. మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన 62 ఏళ్ల మల్లయ్య తన ఇంటికి సమీపంలోనే ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిని అదే గ్రామానికి చెందిన వృద్ధుడు ఇంట్లోకి పిలిచి మభ్యపెట్టి అత్యాచారానికి ఒడిగెట్టాడు. ఆలస్యం గా గుర్తించిన సదరు బాలిక తల్లి దండ్రులు శుక్రవారం రాత్రి పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

డీఎస్పీ విచారణ....

మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు సిఐ కనకయ్య గౌడ్ గ్రామానికి వెళ్లి శనివారం విచారణ జరిపారు. బాలిక ఇళ్లను వృద్ధుడు ఇల్లును పరిసరాలను ఆయన పరిశీలించారు. బాలికతో పాటు బాలిక తల్లిదండ్రుల నుంచి వివరాలు నమోదు చేశారు. ఈ సంఘటన మూడు రోజుల క్రితమే జరిగినప్పటికీ ఇరువర్గాలను రాజీ చేసేందుకు కొందరు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టినట్లు సమాచారం

పోలీస్ స్టేషన్ లో చిన్నారి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫోటోలో కనిపిస్తున్న చిన్నారి పట్టణంలోని చేపల మార్కెట్ దగ్గర స్థానికులకు దొరికింది. ప్రస్తుతం ఈ పాప గద్వాల పట్టణ పోలీస్ స్టేషనలో ఉంది గుర్తుపట్టిన వారు. గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పట్టణ పోలీసులు తెలిపారు.

సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులకు శిక్షణ

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనబోయే ఉపాధ్యాయులకు అందరికీ సోమవారం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయుల పాత్ర, డేటా ఎంట్రీ విషయంపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్‌తో కలిసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో పాల్గొనబోయే ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ సోమవారం తహసీల్దార్లు, ఎంపీడీవో, ఎంపీవోల ఆధ్వర్యంలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీచర్లకు ఎన్యూమరేషన్ బ్లాకులను కేటాయించే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. అదేవిధంగా, సర్వే ప్రారంభమైన తర్వాత డేటా ఎంట్రీ ప్రక్రియను కూడా వేగంగా, పకడ్బందీగా చేయాలన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో సిబ్బంది సర్వేకు సన్నద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో కిషన్, సీపీవో భూపాల్ రెడ్డి, విద్యా శాఖ అధికారులు మహానంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.2 లక్షల సామాగ్రి వితరణ

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి.వెంకట్ రాములు శనివారం రూ.2లక్షల విలువ గల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం తనకు విద్యాబోధన చేసిన ఉపాధ్యా యులు వెంకటరామిరెడ్డి, బాబుదేవి దాస్‌రావు, గోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలరాజు, ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పూర్వవిద్యార్థులు జిందే శ్రీనివాసులు, అశ్వినికుమార్, సిరాజ్, సత్యనారాయణ, రవి, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలుకు ఏర్పాట్లు సిద్ధం

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సురభి, అధికారులు

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం వరి కొనుగోలుపై రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సివిల్ సప్లై డీఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సారి అత్యధికంగా వరి ధాన్యం ఉత్తతి అయ్యిందని, రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసే విధంగా వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ఈసారి సన్న రకం ధాన్యానికి రైతుకు బోనస్‌గా క్వింటాలుకు 500 చెల్లించడం జరుగుతుందని, అందువల్ల సన్న రకం, దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసి ధాన్యం సైతం వేరుగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. రానున్న కాలంలో చౌక ధర దుకాణాల ద్వారా సన్న రకం బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు సైతం భారీగా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్ల నుండి బ్యాంక్ అండర్ టేకింగ్ అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్యాన్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తేమ శాతం సమస్యను తగ్గించేందుకు రైతులు వ్యవసాయ విస్తీర్ణాధికారి సూచనలు పాటించి వారు చెప్పినప్పుడే కోతలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. హార్వెస్టర్ ద్వారా కోతలు జరిగినప్పుడు 18-20 ఆర్‌పీఎం పెట్టుకొని కోసేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, జీ. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డీఎం. ఇర్ఫాన్, మార్కెటింగ్ శాఖాధికారి స్వరన్ సింగ్, డీపీఎం అరుణ, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

• ఎమ్మెల్యే జీఎంఆర్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ -మదనపురం

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో శనివారం ఆయన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు ఖాతాల్లో పడతాయన్నారు. సన్న వడ్లకు రూ.500 అదనపు బోనస్ అందించనుందన్నారు. ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ.2,320, సన్న వడ్లకు రూ.2,820 మద్దతు ధర ఉంటుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, దళారులకు విక్రయించొద్దని సూచించారు. ధాన్య సేకరణ ప్రక్రియను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదంతో రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రశాంత్, వైస్‌చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, ఏపీఎం కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షుడు వడ్డే కృష్ణ, అంజద్, శ్రీదర్ రెడ్డి, మహిళా సమాఖ్య మండల అధ్య క్షురాలు రేణుక, నాయకులు వెంకట్ నారాయణ, నాగన్న యాదవ్, రవీందర్ రెడ్డి, వడ్డే రాములు, డైరెక్టర్లు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

• ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెన్నయ్య



తాసీల్దార్‌కు వినతి పత్రమిస్తున్న ఎన్పీఆర్డీ, ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ-మదనపురం

కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెన్నయ్య అన్నారు. శనివారం ఎన్పీఆర్డీ నాయకుల అధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు తహసీల్దార్ అబ్రహాం లింకన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో వికలాంగులు చాలా సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. వికలాంగులకు రూ. 6వేల పింఛన్ ఇవ్వాలని, ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ 10 లోపు మార్చేందుకు సర్వీస్ రూల్స్ సవరించాలన్నారు. అదేవిధంగా మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు అరికట్టాలని, ప్రవేట్ రంగంలో 5 శాతం ఉద్యోగాలు కల్పించి 40 శాతం వైకల్యం ఉన్న ప్రతి వికలాంగుడిని గుర్తించాలని, వికలాంగులకు ఉపాధి కోసం షరతులు లేకుండా రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెదరాయుడు, మన్నెం, పరుశరాములు, శాంతన్న, నాగమ్మ, దేవమ్మ, నాగేశ్వర్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి వెంకటరాములు, పీఎన్ఎం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు అధైర్యపడొద్దు

• ప్రతి వడ్ల గింజ కొంటాం
• సన్న రకాలకు క్వింటా రూ. 500 అదనం
• జిల్లాలో 241 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
• ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
• వనపర్తిలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నవతెలంగాణ -వనపర్తి

అన్నదాతలు అధైర్యపడొద్దని మీరు పండించిన ప్రతి గింజ కొంటామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా సహకార సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో మహిళా సంఘాల ద్వారా 151, సహకార సంఘాల ద్వారా117, మెప్మా ద్వారా 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. పదవులు పోయిన బీఆర్ఎస్ నాయ కులు అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని వాటిని నమొద్దన్నారు. ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 అధికంగా చెల్లిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తెచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గన్నిబ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవాలన్నారు. డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి అవకతవకలు లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మెప్మా అధికారులు, సహకార సం ఘాల సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకుగాను చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు, ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి పట్టణంలోని ఆర్‌జీ గార్డెన్లో ఏర్పాటు చేసిన చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉన్నత, సాంకేతిక విద్యలో ఎంతో ప్రావీణ్యం ఉండి, సరైన ప్రోత్సాహం లేక వెనకబడి పోయే నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి, చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు,బ్యాంకర్లు సానుకూలంగా ఉన్నారని వారు కల్పించే ఈ అవకాశాన్ని యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వనపర్తి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజరైన యువతి యువకులు గ్రామాల్లోని అందరికీ అవగాహన కల్పించాలని అవసరమైతే మరో వారం రోజుల్లో మరో కార్యక్రమం నిర్వహించుకుందామన్నారు. చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో వనపర్తి నియోజకవర్గం ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు అవార్డు ఏజెన్సీ సభ్యులు, పారిశ్రామికవేత్తలు, పలు బ్యాంకుల మేనేజర్లు, చీఫ్ మేనేజర్లు, అధికారులు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. చిట్యాల గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు ఉత్తమమైన మార్గాలను ఎంచుకొని వాటి దిశగా చదువును కొనసాగించాలని సూచించారు. విద్యతోపాటు ప్రతి విద్యార్థికి ఆటలు కూడా ఎంతో అవసరమన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేగా తాను, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఉన్నారని క్రీడల్లో నైపుణ్యం గల విద్యార్థులకు ఇది మంచి అవకాశమన్నారు. విద్యార్థులు విద్య క్రీడలపై మాత్రమే దృష్టి సారించాలని సెల్‌ఫోన్లను కేవలం మాట్లాడేందుకు ఉపయోగించాలని సూచించారు. అనంతరం పూర్వపు ఉపాధ్యాయులను సన్మానించారు. డైట్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నమోదైన కేసులపై రివ్యూ సమావేశాలు నిర్వహించాలి

• జోగులాంబ జోన్ డీఐజీ చౌహాన్
• జిల్లాలోని పోలీస్ స్టేషన్ల సందర్శన

నవతెలంగాణ -వనపర్తి రూరల్

పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులపై రివ్యూ సమావేశాలు నిర్వహించాలని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ పోలీసు అధికారు లను ఆదేశించారు. శనివారం ఆయన వార్షిక తని ఖీల్లో భాగంగా వనపర్తి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డీఐజీకి ఎస్పీ రావుల గిరిధర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అక్కడి నుంచి కొత్తకోట సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను, ఖిల్లాఘనపూర్, ఆత్మకూర్ సర్కిల్‌లోని అమర్‌చింత పోలీస్ స్టేషన్లు, వనపర్తి సర్కిల్ కార్యాలయం, పాన్‌గల్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ కార్యాలయం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఎస్పీతో కలిసి సందర్శించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయా సెక్షన్ అధికారుల రికార్డులను తనిఖీ చేశారు. కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్కు, క్రైమ్ రిజిస్టర్, రికార్డు ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించేటట్లు చూడాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ సిబ్బంది 24 గంటలు గస్తీ నిర్వహించేటట్లు చేయాలని చర్యలు చేపట్టాలని కొత్తకోట సిఐ రాంబాబుకు సూచించారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్‌రైటర్ తదితర ప్రదేశాలను ఆయన పరిశీలించారు. స్టేషన్లో రోజువారిగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ సెంట్రీ రిలీఫ్ బుక్ డ్యూటీ రోస్టర్, పలు రికార్డులను తనిఖీ చేశారు. వనపర్తి డీఎస్పీ కార్యాలయం రికార్డ్స్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో నమోదు వివరాలు తదితర అంశాలను డీఎస్పీ వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. షి టీం పనితీరు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. అన్ని పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో 5ఎస్ అమలు తీరును. ఫంక్షనల్ వర్టికల్ నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు . పోలీస్‌స్టేషన్లో నమోదైన కేసులపై తరచు ఎస్సైలు సీఐలతో రివ్యూ సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వాలని డీఎస్పీకి సూచించారు. జిల్లాలో తరచుగా పోలీస్ స్టేషన్లను సర్కిల్ కార్యాలను విజిట్ చేసి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ రత్నం, వనపర్తి సీఐ కృష్ణ కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్ , ఇన్‌స్పెక్టర్లు నరేష్, అప్పలనాయుడు, శ్రీనివాసులు జిల్లాలోని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సాయుధ దళ గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న జోగులాంబ జోన్ డీఐజీ చౌహాన్

వారానికోసారి పరేడ్ చేయాలి : ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వరానికోసారి పరేడ్ చేయడం వల్ల ఫిజికల్ ఫిట్నెస్ వస్తుందని ఎస్పీ రావుల గిరిధర్ సిబ్బందికి సూచించారు. శనివారం నూతన పరేడ్ గ్రౌండ్‌లో జిల్లాలోని ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్, హోంగార్డు సిబ్బంది వీక్లీ పరేడ్ నిర్వహించారు. పరేడ్‌ను ఎస్పీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ సమయం దొరికినప్పుడు సిబ్బంది, అధికారులు వ్యాయామం చేయడం చాలా ముఖ్యమని అన్నారు. మంచి శక్తి సామర్థ్యాలు కలిగి ఉండడం ద్వారా ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా విధులు నిర్వర్తించవచ్చున్నారు. ఫిట్నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు. సిబ్బందికి ఇతర సమస్యలు ఏమైనా ఉంటే పైఅధికారులకు చెప్పుకోవాలని, ఎవరూ చెడు అలవాట్లకు లోను కాకూడదన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలని ఆయన కోరారు. పోలీసులు క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని వనపర్తి జిల్లాకు, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. క్రమశిక్షణతో మంచి ప్రవర్తనతో విధులను నిర్వర్తించినప్పుడు అధికారులు తమ వెంట ఉంటారన్నారు. సిబ్బంది చేయవలసిన విధుల గురించి ఆయన పలు సూచనలు చేశారు. పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేయించుకోవాలని ఆయన సూచించారు. యూనిఫాం వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని హోంగార్డు నుంచి ఉన్నతాధికారుల వరకు అందరం ఒకే కుటుంబ సభ్యులమని మన కుటుంబం పోలీస్ కుటుం బమని హోంగార్డ్ ఆఫీసర్స్ పోలీస్ శాఖలో అంతర్భాగమేనన్నారు. వారి సంక్షేమానికి ఎల్లవేళ లా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హోంగార్డ్ సిబ్బందికి యూనిఫాం అలవెన్స్ త్వరలో అందజేసేలా చూస్తామని, రేన్ కోట్స్ ,హెల్త్ కార్డుల గురించిపై అధికారులకు ప్రపోజల్స్ పంపించామని త్వరలోనే దీనిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితోపాటు హోంగార్డులు కూడా విధులు నిర్వహిస్తున్నారని క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని ఇకముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరేడ్ కార్యక్రమంలో సాయుధ దళాల అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, సాయుధ దళాల పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



కులగణనలో వనపర్తి రోల్ మోడల్ కావాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -వనపర్తి

కుల గణనలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రానికి రోల్ మోడల్ అవ్వాలని, ఆ విధంగా అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన కుల గణన సర్వేపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే చేపట్టే అధికారుల మమేకమై సర్వే చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి ఒక్కరి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసే విధంగా జాగ్రత్తపడాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ కుల గణన చేపట్టాలని చేసిన ఆదేశాల మేరకే కుల గణనపై గాంధీభవన్‌లో సానుకూల సమగ్ర చర్చ జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో కేవలం బీహార్‌లోనే ఈ కుల గణన కార్యక్రమం జరిగిందని తదనంతరం నేడు తెలంగాణ రాష్ట్రంలోనే కుల గణన కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రతి కార్యకర్త విధిగా సర్వేలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ కార్యకర్తలు, నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మదేవికి వెండి గొలుసు బహూకరణ



అమ్మవారికి గొలుసు బహుకరిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని గంగమ్మదేవికి గ్రామ పెద్దలు శనివారం 56 తులాల వెండితో తయారు చేయించిన పెద్ద గొలుసు బహూకరించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామ పెద్దలు, రైతు కమిటీ సభ్యులు అమ్మవారి పెద్ద గొలుసును గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముంత కృష్ణయ్య యాదవ్, నాయకులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, ముంత మల్లయ్య యాదవ్, రవీందర్ రెడ్డి, ఎత్తం బాలస్వామి, గ్రామ కోశాధికారి ఆవుల నారాయణ, గ్రామ సీహెచ్ వెంకటయ్య, నరసింహ కార్యదర్శి మహేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కబడ్డీ కిట్లు అందజేత



క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండల కేంద్రం లోని 24 మంది క్రీడా కారులకు శనివారం రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, శివయాదవ్ కబడ్డీ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హిం చేందుకే కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.

ఆలయ అభివృద్ధి కోసం విరాళం



నిర్వాహకులకు చెక్కు అందజేస్తున్న కొత్త కళ్యాణ్‌కుమార్

నవతెలంగాణ -వీపనగండ్ల

వీపనగండ్ల ఉమ్మడి మండలంలోని చిన్నదగడ గ్రామంలోని గంగమ్మ ఆలయ అభివృద్ధికోసం కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొత్త కళ్యాణ్ కుమార్ రూ. 2లక్షల విరాళం అందజేశారు. శనివారం గంగమ్మదేవి జాతరను పురస్కరించుకొని ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అలయ నిర్వాహకులకు రెండు లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, టీఎ.శ్రీను, చింతల శ్రీను, శంకర్, బాలకృష్ణ నాయుడు, కుమ్మరి వెంకటస్వామి, మలకపల్లి వెంకటస్వామి, కిషన్‌రావు, గంగ రాముడు, కొమ్ము వెంకటస్వామి, చింతల వెంకటస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ -వీపనగండ్ల

మెడిసిన్ సీటు సాధించిన వీపనగండ్ల ఉమ్మడి మండల పరిధిలోని గుంటూరు గ్రామానికి చెందిన కురుమూర్తి లక్ష్మీల కుమారుడు పులసపాటి వరుణ్‌ను శనివారం కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కళ్యాణ్ కుమార్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య పూర్తి చేసి పేదలకు వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షుడు శేఖర్ యా దవ్, వెల్టూరు మాజీ సర్పంచ్ పల్లె మద్దిలేటి, ఆకుల వెంకటేష్, భోగం నరసిం హ, కురుమయ్య, తిరుమలేష్, ప్రకాష్‌యాదవ్, రమేష్, శివుడు తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులకు వ్యాపారులు అండగా నిలవాలి

• ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

రైతులు ఎంతో కష్టపడి పండించిన పత్తికి మద్దతు ధర చెల్లించి రైతులకు వ్యాపారులు అండగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సృష్టించారు.మండలంలోని తుర్కలపల్లి గేటు సమీపంలో ఉన్న వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును ఆయన స్థానిక నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లు వ్యాపారి గోపిరెడ్డి రామిరెడ్డి తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పత్తి రైతు కు అందుతున్న మద్దతు ధర తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్తి రైతులను మోసం చేయొద్దని, తూకాలలో మోసాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యాపారులు ఉండాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సంతు యాదవ్, భాస్కర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

హెరిటేజ్ రైతులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం.

నవతెలంగాణ అచ్చంపేట



హెరిటేజ్ కంపెనీకి పాలు పోస్తున్న గ్రామాల రైతులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని మేనేజర్ ఖాసీ తెలిపారు. శనివారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడారు. ప్రమాదంలో చనిపోయిన రైతు నామిని కి రూ 2 లక్షలు, 100శాతం అంగవైకల్యం జరిగితే రూ 2 లక్షలు, ప్రమాదానికి గురై ఆస్పత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం 50, వేలు, ప్రమాదంలో చనిపోయిన రైతు మృతదేహాన్ని తరలించడానికి రూ 2500/- వారి పిల్లల చదువుకు ఐదువేల ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని నల్లమల్ల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పది రోజులలో నేరుగా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. వరుసగా మూడు నెలల పాటు హెరిటేజ్ కంపెనీకి పాలు పోస్తున్న రైతులకు ప్రోత్సహికంగా రుణాలు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పాడి పశువులు, గేదెలకు పౌష్టికమైన ఆహారం (దాణ) పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

లైన్మెన్ గా బాధ్యతలు స్వీకరణ



నవ తెలంగాణ -కల్వకుర్తి

మండలంలోని కురిమిద్ద, ఎంగంపల్లి, జీడిపల్లి, వెంకటాపూర్, ఎల్లికట్ట గ్రామాల లైన్మెన్ గా ఇటీవల బదిలీపై వచ్చిన రవి శనివారం బాధ్యతలను స్వీకరించారు. విద్యుత్ ఎంప్లాయిస్ 327 యూనియన్ జిల్లా నాయకుల సమక్షంలో స్థానిక ఏ ఈ శ్రీనివాస్ నాయక్ కు జయినింగ్ రిపోర్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు శ్రీధర్ చారి, శ్రీనివాస్ రాజు, కొమ్ము కృష్ణ, రాఘవేందర్ చారి, ప్రసాద్, కేశవులు తదితరులు ఉన్నారు.

నూతన దంపతుల వివరాలు నమోదు చేయాలి

• ఆశా కార్యకర్తలకు రికార్డుల పంపిణీ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

కొత్తగా పెళ్లయిన దంపతుల వివరాలు నమోదు చేయాలని వైద్యాధికారి డాక్టర్ ఇస్మాయిల్ ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలకు దినచర్య రికార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా పెళ్లయిన దంపతుల వివరాలు నమోదు చేయాలి. అలాగే గర్భం దాల్చిన అనంతరం ఏఎన్సి రిజిస్టర్ లో పేర్లు నమోదు చేయాలి. గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ చెకప్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని పోవడం, డెలివరీ సమయంలో పేషెంట్ను వెంట వెళ్లి డెలివరీ అయిన తర్వాత వివరించాలి. అలాగే జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి ఎమర్జెన్సీ కేసులను ఏఎంసీ కేసులను తీసుకొని తీసుకువెళ్లాలి. టీబీ రోగులకు ఏఎన్ఎం ఇచ్చిన మాత్రాలను సరఫరా చేయడం లాంటి 17 విభాగాలకు సంబంధించి ప్రతిదీ ఈ రికార్డులో నమోదు చేయాల్సి ఉంటుందని ఆశా కార్యకర్తలకు వివరించారు.కార్యక్రమంలో ఫార్మసిస్టు బాలరాజు సూపర్వైజర్ మనీ కుమారి పిహెచ్ఎన్ రాణమ్మ ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంఎస్ఎన్ ఎక్సెంట్ గ్రామర్ హైస్కూల్ విద్యార్థి ఎంపిక



నవ తెలంగాణ అచ్చంపేట

మహబూబ్‌నగర్ జిల్లా కోయిల కొండ మండలంలో శుక్రవారం జరిగిన డివిజన్ స్థాయి అండర్ 14 విభాగం క్రీడల్లో పట్టణం లోని ఎంఎస్ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హై స్కూల్ చెందిన విద్యార్థి పాత్లావత్ కృష్ణ నాయక్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విద్యార్థిని ఎమ్మెల్యే వంశీకృష్ణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేన రెడ్డి సన్మానించారు. పాఠశాల చైర్మన్ సీఎం రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటయ్య,వ్యాయమ ఉపాధ్యాయులు రాజేందర్, సైదుల్ యాదవ్, మన్సూర్, ఉన్నారు.

ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు నాగర్ కర్నూల్ క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ కందనూలు

కోయిలకొండ జరిగిన అండర్ 14 ఇయర్స్ ఖో ఖో టోర్నమెంట్లో బాలికలు మంచి ప్రతిభను కనబరిచి ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన నాగర్ కర్నూల్ క్రీడాకారులు అదేవిధంగా ఉమ్మడి జిల్లా అండర్ 17 ఇయర్స్ బాలికలు వనపర్తి జిల్లా జెడ్పీపిహెచ్ ఎస్ పెబ్బేర్ జరిగిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనపరిచి ఉమ్మడి జిల్లాలోనే ద్వితీయ స్థానం సాధించారు. బాలికలు శిరీష, వైష్ణవి, వసంత, నందిని బాలురు దామోదర్ రేపు మహబూబ్నగర్ జిల్లా రాచాల జరిగే రాష్ట్రస్థాయి అండర్స్ 17 ఇయర్స్ బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సార్ , జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా అభినందించినారు

ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఎపింక పై అభినందన.

ఎస్‌జిఎఫ్ అండర్ 17 బాలికల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కు జడ్చర్ల పట్టణంలోని గీతాశ్రీ హైస్కూల్ విద్యార్థిని కడారి సహస్ర ఎంపికపై పాఠశాల యాజమన్యం అభినందనలు తెలిపారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న సహస్ర 3,4 వ తేదీలలో జిల్లా తరుపున వరంగల్ జిల్లా కె సముద్రం లో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు తెలిపారు.

నేడు ప్రజా నాట్యమండలి సమావేశం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఎన్నిక కోసం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి నాయకులు బొల్లె జగన్, నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. డప్పు వాయిద్య కళాకారులు, గాయకులు ఈ సమావేశంలో పాల్గొనాలని కోరారు. నూతన కళాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ - తెలకపల్లి



ఓటు వజ్రాయుధమని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జాకిర్ అలీ, సిఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజ మహేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యా సంస్థలో ఓటు హక్కు నమోదు బ్రోచర్లను ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 జనవరి 1 వరకు 18 సంవత్సరాలు నిండుతున్న వాళ్ళ కూడా తమ ఓటు హక్కును నమోదు చేసుకో వాలని సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలలో ఓటు హక్కు నమోదుపై రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రామస్వామి, శ్రీనివాసులు,డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ఎస్ సందీప్ కుమార్,ఎంజెపి ప్రిన్సిపల్ రష్మీ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి సర్వే దేశానికే ఆదర్శం..!

• సర్వే ను ఉద్యమం లా చేపట్టాలి.
• అధైర్యపడవద్దు అందరికీ అవకాశాలు వస్తాయి
• ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ సమగ్ర ఇంటింటి సర్వే దేశానికే ఆదర్శం మని కల్వకుర్తి ఎంఎల్‌ఏ కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక సమగ్ర ఇంటింటి సర్వే పై శనివారం అవగాహన సదస్సు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట ప్రభుత్వం ఈ నెల 6 నుంచి ఈ నెల 30వరకు జరిగే సామాజిక, ఆర్థిక,రాజకీయ, విద్య,ఉపాధి,ఉద్యోగ,సమగ్ర ఇంటింటి సర్వే ను ఉద్యమం లా చేపట్టేందుకు నిర్ణయం తీసుకుందని అన్నారు.దేశ ప్రజల ఇబ్బందులు తీర్చెందుకే కుటుంబ సర్వే చేపడుతున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం సమగ్ర సర్వే ను ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతుందని అన్నారు.గత 70 ఏళ్లుగా ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రాహుల్ గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ వివరించారు.ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో లో ప్రజల్లోకి తీసుకెళ్ళాలలని, కల్వకుర్తి నియోజక వర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్ర మంలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శనం లో ముందుకు సాగుదామని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సర్వే లో దాదాపు 80వేల మంది ఉద్యోగులు పాల్గొని సమగ్ర ఇంటింటి సర్వే చేపడతరని అన్నారు.తారతమ్యాలు లేకుండా సర్వే ను పూర్తి చేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనీ ఆయన పిలుపు ఇచ్చారు.పార్టీ పెద్దల దిశ నిర్దేశంలో ముందుకు సాగాలని ఆయన అన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనీ అన్నారు.దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్టు లు తెచ్చింది కాంగ్రెస్‌నే అని గుర్తు చేశారు. చిత్త శుద్ధితో పార్టీ నీ ముందుకు తీసుకేళదామని నాయకులకు సూచించారు.దేశంలోని పలు రాష్ట్రాల్లో చేపట్టిన కుటుంబ సర్వే పూర్తి స్థాయిలో జరుగలేదని ఆయన పేర్కొన్నారు.56 ప్రశ్నలతో సర్వే జరుగుతుంది..అన్ని ప్రశ్నలకు పూర్తిగా సమాచారం పొందుపరిచేలా చూడా లనీ ఆయన పేర్కొన్నారు.సామాజిక స్థితి గతుల పై ప్రభుత్వానికి అవగాహన ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్నివర్గాలకి సమ న్యాయం జరుగుతుందని అన్నారు.సామాజిక సర్వే విజయవంతం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్. కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాసరెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాడి పశు సంపద అభివృద్ధికి కృషి చేయాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ అచ్చంపేట



పాడి పశు సంపద అభివృద్ధికి కృషి చేయాలని, పాల సేకరణ పెంచాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేట విజయ డైరీ పాల శీతలీకరణ కేంద్రం చైర్మన్ గా దొడ్ల నర్సయ్య యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు అనంతరం ఏర్పాటు చసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్త కు కూడా పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు పార్టీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి అచ్చంపేట నియోజక వర్గంలో భారీ మెజార్టీతో గెలిపించారు. కాబట్టి ప్రతి కార్యకర్తకు వారి యొక్క ఆర్థిక అభివృద్ధి తోడ్పాటు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులు ప్రజలందరూ నియోజకవర్గంలో ఉన్నటువంటి విజయ డైరీ కేంద్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమవంతుగా భాగస్వాములు కావాలన్నారు. పాడి రైతులందరూ శీతలీకరణ కేంద్రం ద్వారా పాల యొక్క దిగుబడిని పెంచుకోవడానికి ఈ కేంద్రం ఎంత గానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు అధికారులు ప్రజా ప్రతి నిధులు మండల అధ్యక్షులు నియోజకవర్గ నాయకులు వివిధ విభాగాల చైర్మన్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్..

• 9 తులాల బంగారం , 1. 20 వెండి, రూ. 50 వేలు స్వాధీనం..
• వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ సర్కిల్ పరిధిలోని వంగూరు మండలం శ్రీశైలం - దేవరకొండ చౌరస్తా సమీపంలో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీలలో అంతర్ జిల్లా దొంగలు పట్టుబడినట్లు వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సిఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలో దొంగతనాలు జరుగుతున్నా యనే నేపథ్యంలో జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా శనివారం శ్రీశైలం - దేవరకొండ చౌరస్తా సమీపంలో ఎర్టిగా వాహనం నిలిపి తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్న వారి తీరును చూసి వాహనం తనిఖీ చేయగా వాహనంలో చోరీలకు పాల్పడే వస్తువులు కనబడడంతో ఊడల మాణిక్యం అలియాస్ మనీ , చింత బాలరాజు అలియాస్ బాలు మరో ఇద్దరు మైనర్ యువకులను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా వారు వంగూరు వంగూర్ మండలం , ఉప్పునూతల , కల్వకుర్తి మండలాల్లో చోరీలు చేసినట్లు వారు తెలిపినట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానంగా వంగూరు మండలం రంగాపూర్ , ఉప్పుంతల మండలం జాప్తి సదగోడు , కల్వకుర్తి మండలం లింగసాని పల్లి గ్రామాలలో చోరీలకు పాల్పడిన వస్తువులను రికవారి చేసినట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఊడల మాణిక్యం పై గతంలో 15 కేసులు నమోదైనట్లు సిఐ తెలిపారు. పట్టుబడిన వారినుండి 9 తులాల బంగారం ఆభరణాలు, 1 కేజీ 20 తులాల వెండి వస్తువులు , రూ. 50 వేల నగదు , 2 మొబైల్ ఫోన్లు తోపాటు వారు చోరికి పాల్పడిన వస్తువులు వారి వద్ద ఉన్న ఎర్టిగా వాహనం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పేర్కొన్నారు. వీరి నుండి దాదాపు రూ . 9 .35 లక్షలు విలువ గల వస్తువుల సామాగ్రి రీకవరి చేసినట్లు సీఐ వివరాలు వెల్లడించారు. దొంగలను పట్టుకున్న వెల్దండ ఎస్ఐ కురుమూర్తి, మహేందర్ , మాధవ రెడ్డి , కానిస్టేబుల్ అంజి నాయక్ , ఆంజనేయులు , హరి , రాంబాబు , రవి , కిషోర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి లను జిల్లా ఎస్పీ అభినందించడం తోపాటు రివార్డు అందజేయనున్నట్లు సిఐ తెలిపారు.

పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్

నవతెలంగాణ- తాడూర్



రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ అన్నారు. తాడూరు మండలం ఐతోలు సిర్సవాడ గ్రామంలో శనివారం ఆయన ప్రతినిధి బృందంతో గ్రామాలలో రోడ్లపై పోసినటువంటి వరిధాన్యాన్ని, పత్తి పంటను పరిశీలించారు. కార్య కర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అలాగే అకాల వర్షాల వల్ల పంటల నష్టపోయి దివాలాదీసి అప్పుల పాలై దీపావళి రోజే పండుగ దినం నాడే ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసుకున్న వైనం మనం కళ్లార చూసాం ఇలాంటి పరిస్థితుల నుండి రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మాటల్లో ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాపకుండా ఆచరణలో నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికీ 50శాతం పైగా రాజ్యాంగానికి రుణమాఫీ కాగా అనేక అవస్థలు ఎదుర్కొంటా ఉన్నారు అయినా ప్రభుత్వానికి సమస్యలు పట్టడం లేదు వ్యవసాయ అధికారులు రెవెన్యూ అధికారులు బ్యాంకుల చుట్టూ తిరిగి వేశారు పోతున్నారు. అలాగే పెట్టుబడుల కాలం ఖర్చుల కాలం ప్రభుత్వం చెప్పినటువంటి రైతు భరోసా డబ్బులు రాక గత ప్రభుత్వం రైతుబంధు పేరుమీద ప్రతి సంవత్సరం రెండు విడుదలగా ఎకరాక 5000 ఇచ్చేది ఈ ప్రభుత్వం 12,000 అని చెప్పి ఆచరణలో నయాపై చేసిన పాపాన పోలేదన్నారు. ఎలా రైతయంగా బతికేది అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన విధివిధానాలను పూనం పరిశీలించుకుని రైతు భరోసా పథకాన్ని, రుణమాఫీని, ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని దళితులకు ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు కొత్త సి కార్పొరేషన్ రుణాల ను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు,బర్ల షెడ్లు, కోళ్ల పారాలు, కొత్తగా ఇతర స్వయం ఉపాధి పథకాల అమలు చేసి వారిని అనగా దళిత యువతను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు కోట్ర బాలు, మండల ఉపాధ్య కేశ కోసం జనంక్షులు భగవంతు నాయకులు బాలు స్వామి నరసింహులు శ్రీను, బహుగుణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో చేపట్టనున్న సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, స్థానిక కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు తదితరులు శనివారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులతో పాటు సిసి రోడ్డు నిర్మాణ పనులకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. పట్టణంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, రవి, దున్న సురేష్, నవీన్, రియాజ్ పాల్గొన్నారు.

మల్లేష్‌కు ఆన్‌లైన్ ఫోటోగ్రఫీలొ కన్సోలేషన్ బహుమతి అందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, అకాడమీ ఆఫ్ ఇండియా వారు ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఫోటోగ్రఫీ, తెలంగాణ అకాడమీ ఫోటోగ్రఫీ వారు సృజనాత్మకత సంయుక్తంగా ఒకటి 01-11-2024 బోస్తావాన్ భవన్ పవన్ దగ్గర లోని ఎంబివి కె భవన్ విజయవాడలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఫోటోగ్రాఫర్ల ఆన్లైన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుందర్ కొంపల్లి, ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ కే మధుసూదన్ రావు, అవనిగడ్డ శాసనసభ్యులు బుద్ధ ప్రసాద్ మాజీ పార్లమెంట్ మెంబర్ గోకరాజు గంగరాజు పర్యవేక్షణలో ఆన్లైన్ ఫోటోగ్రఫీని పరిశీలించారు. ఈ పరిశోధనలో పెద్ద కొత్తపల్లి మండలానికి చెందిన కాన్సిలేషన్ బహుమతిని పొందడం జిల్లా మండల జోరుమెంబర్లు మల్లేష్ ను అభినందించారు.

మహబూబ్ సుభానీధర్గాలో గ్యారీ షరిఫ్ వేడుకలు

నవాబ్ పేట : మండల కేంద్రంలోని మహబూబ్ సుభానీధర్గాలో గ్యారీ వేడుకలను ముస్లిం యువకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రతి సంవత్సరం పవిత్రమైన మహబూబ్ సుభానీ ధర్గా వద్ద ఏర్పాటు చేసే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల వివిధ పార్టీల నాయకులు బంగ్లారవి, షబ్బీర్ అలీ, నర్సింహులు, మైనోద్దీన్, సల్లావుద్దీన్, శ్రీనివాస్ ,రహీం, కైసర్ పాష ,జగన్ నాయక్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

త్వరలో ఇవ్వబోయే ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల కుర్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వికలాంగుల సంఘం నాయకులతో కలసి ఎంపిడివో కు తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల కుర్మయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇవ్వబోయే ఇందిరమ్మ ఇళ్లలో వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్, వెంకటయ్య, చెన్నయ్య వున్నారు.

సోమశిల - శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం,సోమశిల నుంచి శ్రీశైలానికి కృష్ణానది లో ప్రయాణికులతో లాంచీని ఆదివారం ప్రారంభమైంది. అదేవిధంగా సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీలో ప్రయాణించేందుకు 60 మంది ఆన్‌లైన్‌లో టికెట్లు నమోదు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు సోమశిల ఘాట్ నుంచి పర్యాటకులను తీసుకెళ్లే లాంచీ సాయంత్రం 5 గంటలకు శ్రీశైలానికి చేరుకుంటుందని అన్నారు.లాంచీలో పర్యాటకులకు ఉదయం, సాయంత్రం టీ,స్నాక్స్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జీరో బిల్ స్పెషల్ క్యాంప్

నవతెలంగాణ వెల్దండ



విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జీరో బిల్ స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వెల్దండ ఏ ఈ సూర్య నాయక్ తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్ వద్ద జీరో బిల్ రాని అర్హుల నుండి ప్రజావాణి దరఖాస్తు ద్వారా జీరో బిల్ ప్రక్రియ చేసేందుకు శనివారం దర ఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈ సూర్య నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బీల్ అందించడమే లక్ష్యం అన్నారు. జీరో బిల్ రానీ అర్హులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తమ దరఖాస్తు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దండ , జె ఓ నిరంజన్ , గోపాల్ , సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఎల్ ఎం లక్ష్మణ్, వెంకట్ స్వామీ , మదవులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

కలిసికట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలి

-సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు

నవ తెలంగాణ కందనూలు

సగర సంఘం సభ్యులు కలిసికట్టుగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేయాలని సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు అన్నారు. శనివారం బిజినపల్లి మండలం సల్కర్ పేట గ్రామం, నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామం, బొందలపల్లి గ్రామం, అదేవిధంగా నాగర్ కర్నూల్ టౌన్ సగర సంగం కమిటీలను జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా తూడుకుర్తి గ్రామంలో జిల్లా అధ్యక్షుడు గట్టు శీను భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో అల్లం రాముడు, మొల్ల తిరుపతయ్య , టౌన్ అధ్యక్షుడు బాలన్న, కొమ్ముల శీను గారు, జానకి రాములు, చిలకపర్వతయ, సూరంపల్లి సుధాకర్, అతినారపు వెంకటేష్, సాయిలు,కొమ్ముల వెంకటయ్య,అతినారపు బంగారి, వావిలాల లక్ష్మణ్, స్వామి సాగర్ బాలు, తిరుపతయ్య, పాల్గొన్నారు.

లంబాడి భాష గోర్ బోలిని మాతృభాషగా నమోదు చేయించుకోవాలి

నవతెలంగాణ బిజినేపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక కుల జనాభా కుల గణనకాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో సీరియల్ నెంబర్ 10 లో మాతృభాష ఏది అనే ప్రశ్న ఉంది, సిరియల్ నెంబర్ 10 అందులో 4 వ నబర్ లంబాడి/బంజారా భాష (గోర్ బోలి) భాష మాట్లాడే ప్రతి ఒక్కరు తప్పకుండా మాతృ భాష గోర్ బోలి ని(లంబాడి/బంజారా భాష) గా నమోదు చేయించుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క లంబాడి సోదరునికి కోరారు. రాబోయే రోజుల్లో గోర్ బాలిలి లంబాడి/బంజారా మాతృభాష అయిన గోర్ బోలి భాష ని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మీ మాతృభాష ఏది అని ఉన్న సీరియల్ నెంబర్ 10 లో నాలుగో నంబరు లంబాడి/బంజారా భాష గోర్ బోలి ని నమోదు చేయించుకోవాల్సిందిగా కోరుతున్నాను

యువకుడు పై ఫోక్సోకేసు నమోదు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల పట్టణంలోని తేరు మైదానం సమీపంలో ఉన్న పెద్ద అగ్రహారంకు చెందిన పవన్ కళ్యాణ్ అనే యువకుడు ఒక మైనర్ బాలికను చేయి గుంజడంతో బాలిక బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు. అయితే శనివారం సాయంత్రం ఆ యువకుడ్ని కోర్టులో హాజరుపరచగా గౌరవ మెజిస్ట్రేట్ పవన్ కళ్యాణ్ కు 14 రోజులు రిమాండ్కు తరలిస్తున్నట్లు తీర్పు వెల్లడించారు... ఎవరైనా బాలికలు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

ఒలంపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

నవ తెలంగాణ కందనూలు



నాగర్ కర్నూల్ , స్థానిక ఈశ్వర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సెప్టెంబర్ నెలలో నిర్వహించిన లెవెల్-1 ఒలంపియాడ్ పరీక్షలో 102 విద్యార్థులు లొ భాగమైన పరీక్షలలో పాల్గొన్న వారిలో 30 మంది విద్యార్థులు లెవెల్ -2 ఎంపిక చేయ బడ్డారు. ఆ విద్యార్థులకు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్‌తో పాఠశాల ప్రిన్సిపాల్ రాజీవ్ ప్రియదర్శన్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ గోపి, డీన్ శివకుమార్,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఒలంపియాడ్ పరీక్ష ప్రాముఖ్యతను తెలియజేసి విద్యార్థులను అభినందించారు.

రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

రైస్ మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు వరి ధాన్యం కొనుగోలు బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలన్నారు. మిల్లర్లు 10 శాతం గ్యారెంటీ ఇస్తూ సోమవారం నాటికి అగ్రిమెంట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి సుదర్శన్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట రెడ్డి, కార్యదర్శి భరత్, నారాయణ జగదీష్, హరీష్, కృష్ణ, రఘు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నా లు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమ తులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకు లపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు.చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

అక్రమ కేసులు పెడితే అండగా ఉంటాం



నవతెలంగాణ - మక్తల్

కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రులపైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పైన అక్రమంగా కేసులు పెడితే కార్యకర్తలు వారిని కాపాడుకుని అండగా ఉంటామని మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పినరసింహ గౌడ్ స్పష్టం చేశారు పోలీసులు అక్రమంగా కేసులు బనాయించిన విషయం తెలుసుకొని శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని శ్రీనివాస్ గౌడ్ నివాసంలో వారిని కలిసి వారికి మేము అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ బి ఆర్ యస్ నాయకులు సీనియర్ నాయకులు పెద్దలు శ్రీనివాస్ గుప్త.మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి. అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు మరమ్మతులు గ్రామస్తులనుండి సత్కారం



నవ తెలంగాణ - క్రిష్టా

ఇటీవల మురహరిదొడ్డి నుంచి ముడుమాలకు వెళ్లే గుంతల మయంగా ఉన్న రోడ్డును మురాహరిదొడ్డి గ్రామానికి చెందిన దుకాణం బాబు అనే వ్యక్తి తన సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను మొరము తో పూడ్చారు, ఈ సందర్భంగా పక్క గ్రామమైన ముడుమల్ గ్రామస్తులు శనివారం ఆయనను ఆహ్వానించి శాలువా పూలమాలలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి మురహరదొడ్డి మీదుగా ముడుమాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండేదని రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చడం ద్వారా సులభంగా ప్రయాణం చేయగలుగుతున్నామన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ హన్మంతు, అశోక్ గౌడ్, కొమ్మారి బసవరాజు, బి మారెప్ప, సుంకటి మారెప్ప, సుదర్శన్ గౌడ్, తంగిడి నర్సింలు, కే శారనప్ప, ఆంజప్ప ,కటికెల్ మారెప్ప తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞత లు



నవతెలంగాణ - ధన్వాడ

తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల,కళాశాల కొండాపూర్ నందు విద్యార్థులు ఉపాధ్యాయులు, తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి ,డైట్ చార్జెస్ మరియు కాస్మెటిక్ చార్జెస్ పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో గిరిజన గురుకుల పాఠశాలల ప్రాంతీయ కార్యనిర్వహణ అధికారి పీఎస్ కళ్యాణి పాఠశాల ప్రిన్సిపల్ యం రాజారాం, వైస్ ప్రిన్సిపల్ సాంబ్యా నాయక్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

రైతుకీ మద్దతు ధర రైతు భరోసా ఇవ్వాలి : ఏఐపికేఎస్

నవతెలంగాణ- మక్తల్



మక్తల్ మండలం తహసీల్దార్ కార్యాల యం ముందు ధర్నా కార్యక్రమంలో అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం మక్తల్ ఏరియా కార్యదర్శి రాజు అధ్యక్షత నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు భగవంతు జిల్లా ఉపాధ్య క్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ ప్రకారం కనీస మద్దతు ధరించి ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని కోరారు. మార్కెట్ దళారుల అక్రమ దోపిడీని అరి కట్టాలని తేమ పేరుతో పంటల ధరలు తగ్గించరాదన్నారు. అకాల వర్షాలకు తడిచిన పత్తి వరి ఎంఎస్పి దొరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంట ఉత్ప త్తులు తెరవకుండా ఉచితంగా సరఫరా చేయాలని షర్తులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా ఖరీఫ్ రవి కలిసి 15000 రూపా యలు రైతు ఖాతాలో జమ చేయాలి దొడ్డు సన్న ధాన్యంతో పాటు అన్ని పం టలకు 500 బోనాల చెల్లించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన రైతులకు వ్యవసాయ కార్మికులకు పదివేల పింఛన్ నెలకు ఇవ్వాలని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభ జయప్రదం చేద్దాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్

నవ తెలంగాణ - మరికల్



మక్తల్ పట్టణం లో నవంబర్ 3,4తేదీల్లో జరుగు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని మరికల్ మండల కేంద్రం లో ని భూబాధితుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్ మాట్లాడుతూ ముక్తల్ పట్టణంలో జిల్లా మహాసభ జయప్రదం చేయాలని, భూ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గోపాల్ కోరారు. కార్యక్రమంలో మరికల్ మండల స్థానిక భూ బాధితులు బి మల్లయ్య, రాజ మల్లప్ప, జి సుదర్శన్, పెద్ద ఎంకమ్మ వాళ్ళ రాములు, లక్ష్మయ్య, రామాంజనేయులు, రాజు,రాములు, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొను గోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.



జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్ల తో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్ల చే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఆర్.డి.ఓ. రాంచందర్ నాయక్, వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డి.ఆర్.డి.ఎ. మొఘలప్ప, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలి



నవతెలంగాణ - నారాయణపేట

సమగ్ర కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ ల ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంజన గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటా సర్వే పై డిసిసి అధ్యక్షులు కే.ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన పార్టీ శ్రేణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లాలోని వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ దేశంలోనే పెద్ద సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఈ సర్వేలో భాగస్వాములు కావాలన్నారు. కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని జిల్లాలో పటిష్ట నాయకత్వం ఉందని పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. యంగెస్ట్ టి పిసిసి సభ్యులు చిట్టెం అభి జయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సామాజిక, రాజకీయ కుల గణన చేపట్టడం జరిగిందన్నారు. సర్వే దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ మారుతుందన్నారు. డిసిసి అధ్యక్షుడు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఈనెల 6వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ లోపు కులగనన పూర్తి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్, ప్రసన్న కుమారి రెడ్డి, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, శివకుమార్, నరహరి, పేట మరియు కోస్గి పట్టణ కౌన్సిలర్లు ఇద్రిస్, శ్రీనివాస్ మహేష్, కొనంగేరి హన్మంతు, కాంత్ కుమార్, బోయ శరణప్ప,రవికుమార్, మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ లు, డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి కుల గణన సర్వే

వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నగేష్ గౌడ్

నవ తెలంగాణ - ఊట్కూర్



కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 6 నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నటువంటి కుల గణన సర్వేలో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా 13వ నెంబర్ లో కేటాయించడం జరిగింది ఇంటి నెంబర్లు దివ్యాంగుల యొక్క పూర్తి వివరాలు సేకరిస్తున్నది ఈ విధమైన సర్వే చేయడం ద్వారా రాష్ట్రంలోని దివ్యాంగులు ఎంతమంది ఉన్నది వారి యొక్క స్థితిగతులను తెలుసుకొని అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని వికలాం గుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బిజ్వార్ నాగేష్ గౌడ్ శనివా రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్లు మీ గ్రామాలకు వస్తే తగిన బుద్ధి చెప్పాలని తోటి దివ్యాంగులను కోరారు

దళారులకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వం

- పత్తి రైతులకు అందని మద్దతు ధర : ఏఐపికేఎస్

నవతెలంగాణ నారాయణపేట

నారాయణపేట మండలం అప్పక్ పల్లి పత్తి కొనుగోలు కేంద్రాన్ని శనివారం అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికేఎస్) బృందం సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పత్తి పంటకు మద్దతు ధరలతో పాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో అతివృష్టి అనావృష్టి కారణంగా పత్తి రైతులు తీవ్రమైన కష్ట నష్టాల సుడిగుండంలో నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నామమాత్రంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమశాతం 8 ఉంటేనే మద్దతు ధర 7521రూ. లు చెల్లిస్తారు. లేదంటే ఒక శాతానికి 75 రూపాయలు ధర తగ్గించి 12 శాతం వరకు కొనుగోలు చేయడం ఇలా అనేక ఆంక్షలు విధించి రైతుకు గిట్టుబాటుకానీ మద్దతు ధర కూడా అందకుండా ప్రైవేటు వ్యాపారుల వైపు మొగ్గే విధంగా వారి వ్యవహార శైలి కొనసాగుతుందన్నారు. తేమ శాతం ఎక్కువ చూయించి క్వింటాలకు 1000 నుండి 1500 రూపాయలు తగ్గించి వ్యాపారస్తులు కొనడం మూలంగా రైతు భారిగా నష్టపోతున్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బాలకృష్ణ, మాస్ లైన్ నారాయణపేట పట్టణ కార్యదర్శి నారాయణ, సాయిలు, భీమేష్, గౌరప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్‌కి టీడీపీ సభ్యత్వం అందజేత

నవతెలంగాణ నారాయణపేట

హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలుగుదేశం సభ్యత్వం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందేన్ పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాములు యాదవ్ తెలుగుదేశం సభ్యత్వాన్ని పోలీట్ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే భక్కని నరసింహులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి చేతుల మీదుగా తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోలు
- ఆన్లైన్ ఓ పి ఎం ఎస్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్వాడ ఆధ్వర్యంలో మరికల్ మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ గోదాం ఆవరణ యందు వరిధ్యాల కొనుగోలు కేంద్రం ధన్వాడ మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వరి పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్కు 2,320 రూపాయలు సాధారణ రకానికి 2,300 క్వింటాలకు ,సన్న రకానికి 500 రూపాయలు క్వింటాల్కు ఎంఎస్పీపైగా అదనంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలులో చెల్లింపులలో మధ్యవర్తుల ప్రమేయం కి ఏమాత్రం తావు లేకుండా ఆన్లైన్లో ద్వారా (ఓ పి ఎం ఎస్) విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కనీసం మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆలయం ద్వారా నేరుగా రైతు ఖాతాలోకి డబ్బులు జమ చేయడం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న , వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్స్ జంగిడి రాజు, యస్.మోహన్ రెడ్డి,మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, పి సత్యన్నా, రామకృష్ణారెడ్డి, కాటికొండ ఆంజనేయులు ,జె మల్లయ్యపోలేమోని రామకృష్ణ, పి.రాఘవేంద్ర, ఆంజనేయులు, గోపాల్,మంగలి రఘు,గొల్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు .

ధన్వాడ : ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి ప్రారంభించారు ధన్వాడ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి గారు చిట్టెం మాధవ రెడ్డి ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి ముదిరాజూ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు బూతు స్థాయి కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ కూలీలుఅఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.



నేడు రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ దినోత్సవం

నవతెలంగాణ - నారాయణపేట



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ దినోత్సవాన్ని నవంబర్ 3వ తేదీన ఆవిర్భావ దినోత్సవాన్ని వినియోగదారుల దినోత్సవంగా పరిగణించడమైనది.ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా విద్యుత శాఖ అధ్వర్యంలో నేడు విద్యుత్ వినియో గదారుల దినోత్సర కార్యక్రమాన్ని స్థానిక ఎస్.ఈ. కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు నారాయణపేట ఎస్.ఈ. సంజీవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా వినియోగదారులు, రైతులు విచ్చేసి సీజీఆర్ఎఫ్ విద్యుత్ ఆంబుడ్స్ మెన్ శాఖల వివరములు, విద్యుత్ కనెక్షన్లు సకాలంలో అందించే వివరములు మరియు సభ్యులను ఆదా చేయడము, నాణ్యమైన విద్యుత్ పరికరము వాడడము లాంట్, విద్యాత్ టారిఫ్ ల వివరములు పొందగలరు. విద్యుత్తు సమస్యలు అధిక బల్లులు, పేరు మార్పిడి, చిరునామా మార్పిడి, లో ఓల్టేజ్, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, కాలిపోయిన నియంత్రికల వివరాలు తదితర సమస్యలు ఫిర్యాదులు అందించి పరిష్కారములు పొందగలరని కోరారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

- చదివిన పాఠశాలకు సహాయం అందజేత



నర్వ : మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసమని అదే గ్రామానికి చెందిన టీ జగదీశ్వర్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు..విద్యార్థులకు తాగు నీటి సమస్య ఉందని పాఠ శాల జిహెచ్ఎం శ్రీ ఎన్ రామకృష్ణ నర్వ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజ నీర్ టీ.జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి సుమారు లక్ష రూపాయలు వెచ్చించి గంటకు 500 లీటర్ల నీటిని శుద్ధి చేసే వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేవారు.ఈ సందర్భంగా జగదీ శ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యార్థులు చదువు కొని ఉన్నత స్థాయికి వెళ్లాలనే సదుద్దేశంతో వాటర్ ప్యూరి ఫైయర్‌ను విరాళ ంగా అందించటం జరిగిందని.జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఇకముందు కూడా విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తన వంతు సహకారం అందిస్తానన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పెద్ద మనసుతో విరాళం అందించిన జగదీశ్వర్ రెడ్డిని ఎంపి.డి.ఓ అభినందించారు.విద్యార్థుల అందరూ క్రమశిక్షణతో చదువుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం జగదీశ్వర్ రెడ్డిని పూలమాల,శాలువా,మెమెంటోతో ఘనంగా సన్మా నించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం. ఎస్.రామకృష్ణ ,ఎంపీ డీవో శ్రీనివాస్,ఉపాధ్యాయులు మధుసూదన్, మన్యం, రఘు, రాజు, ప్రకాష్, శ్రీశైలం, మల్లేష్ మురళీ ప్రసాద్,సురేష్,విజయ్ కుమార్,స్వరూప,స్నేహ, పూర్వ విద్యార్థులు ఆర్ అయ్యన్నచంద్రవదన్, జైపాల్ రెడ్డి,రవీందర్ రెడ్డి, విజయసింహా రెడ్డి,సమరసింహారెడ్డి,శ్రీకాంత్,ఆంజనేయులు,దివాకర్ పాల్గొ న్నారు.

చేనేత పథకాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపాన సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో శనివారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు వివిధ చేనేత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో సంఘాలు, రుణాల స్థితిగతులపై చర్చించారు. చేనేత సంఘాలపై ఉన్న ఋణాలను మాఫీ చేస్తే, ఆయా సంఘాలు మళ్లీ బలోపేతం అవుతాయా ? లేదా అనే చర్చ జరిగింది.సంబంధించిన మార్గదర్శకాలు త్వరలోనే సూచిస్తామని సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ అదనపు సంచాలకులు వెంకటేశం తెలిపారు. నారాయణపేట, గద్వాల చేనేత జౌళి శాఖ ఏడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యమంలో జాయింట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మ, మహబూబ్ నగర్ ఏడి బాబు, గద్వాల ఏడి గోవిందయ్య, ఏడిఓ లు, టెస్కో నుంచి రతన్ కుమార్, హిమాజ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



క్రిష్ణా : కున్సి ప్రభుత్వ పాఠశాలకు గ్రామ క్రికెట్ అసోసియేషన్ యువకులు ప్రేయర్ మైక్ సెట్ ను అందజేశారు. శనివారం మండల పరిధిలోని కున్సీ గ్రామ పూర్వ విద్యార్థులు మరియు క్రికెట్ అసోసియేషన్ యువకులు కలిసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూపాయి 15 వేల గల ప్రేయర్ మైక్ సెట్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు మరియు గ్రామా నికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివిన విద్యార్థులు పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జోగులాంబ - గద్వాల

ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పేదింటి ఆడపడుచులకు ముఖ్యమంత్రి పెద్దన్నలాంటివాడని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం కె.టి దొడ్డి మండలం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణి లక్ష్మి, షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషం అన్నారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో . భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో భవిష్యత్తులో కూడా అదేవిధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి,డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలు : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం నుండి డిసెంబర్ 1వ తేది వరకు జోగుళాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలను జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు.1861పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డి.ఎస్పీ లేదా ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని,అలాగే ఆయుధాలు,పేలుడు సామాగ్రి, కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషేధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే,శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలుగా ఏర్పడటం వంటివి నిషేధం అని తెలిపారు.లౌడ్ స్పీకర్లు,డీజే ల ద్వారా సందేశాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్ల ను వినియోగించడం నిషిద్ధమని వెల్లడించారు.ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఎస్పీ తెలిపారు.అయితే పై నిషేధాజ్ఞలనుండి విధులలో ఉన్న పోలీసు అధికారులు ,మిలిటరీలో పని చేసే వారు,హెూంగార్డులు,ముందస్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఉంటుందనీ , పై ఉత్తర్వులు శనివారం నుండి డిసెంబర్ 1 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.

ఇటిక్యాల ఎమ్మార్వో బి.నరేందర్ పై దాడి

నవతెలంగాణ - గట్టు



మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఏసన్న మాట్లాడుతూ ఇటిక్యాల మండ ల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో నరేందర్పై మునగాల గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి,ఎమ్మార్వోని కులం పేరుతో దూషిస్తూ, విధుల పరంగా ఆటంకం కల్పిస్తూ, హత్యాయత్నా నికి పాల్పడిన మునగాల గ్రామ ప్రభాకర్ రెడ్డి ని,వారి అనుచరులను ఇటిక్యాల మండల ఎస్సై అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న డిమాండ్ చేశారు.జరిగిన సంఘటనపై ఎమ్మార్వో నరేందర్ ఇటిక్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజున ఫిర్యాదు చేసిన గాని ఇప్పటివరకు ఇటిక్యాల మండల పోలీసులు మునగాల ప్రభాకర్ రెడ్డిని,వారి అనుచరులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం సమంజసం కాదని అన్నారు.ఒక మండలానికి మెజిస్ట్రేట్ గా ఉన్న ఎమ్మార్వో నరేందర్ పైనే ఇలాంటి దాడులు జరిగితే స్పందించని పోలీసులు,ఇక సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే పరిస్థితి ఎలా ఉందో,పోలీసుల పనితీరు అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా ఇటిక్యాల మండల ఎస్సై, మునగాల ప్రభాకర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేసి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఎలాంటి ధర్నాలకైనా, నిరసన కార్యక్రమాలకైనా వెనుకాడబోమని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్,గద్వాల నియోజకవర్గాలలో దళితులపై, దళిత అధికారులపై రోజురోజుకు దాడులు జరగడం హేయమైన చర్యగా భావించారు.అసలు జిల్లాలో అధికార పరిపాలన విధానం సక్రమంగా పనిచేయలేకపోవడమే ఇందుకు కారణం అని మండిపడ్డారు. జిల్లాలో చట్టాలన్నీ అగ్రవర్ణాలకు చుట్టాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మార్వో బి.నరేందర్ పై దాడి జరిగి 24 గంటలు గడుస్తున్నా కానీ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు తీసుకున్న కానీ, ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం అంటే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఇటిక్యాల మండల ఎస్సై వెంటనే స్పందించి ఎమ్మార్వో నరేందర్ పైన దాడి చేసిన వ్యక్తులను ఎంతటి వారినైనా చట్టప్రకారంగా అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

3న మిర్యాలగూడలో బీసీ గర్జన సభ



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ నవంబర్ 3న మిర్యాలగూడలో జరగబోయే బీసీ గర్జన సభకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున బీసీ సభకు హాజరుకావాలని మనమెంత మన వాటా ఎంత అనే నినాదంతో పోరాడాలని ఆ స్ఫూర్తితోనే మిర్యాలగూడలో జరగబో యే సభకు తరలిరావాలని తీన్మార్ మల్లన్న టీం తరపున పిలుపు నిస్తున్నా మని కొమ్ముల ప్రవీణ్ రాజ్ తెలిపారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఒకే సామాజిక వర్గం పరిపాలన పోవాలంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటు వంటి బహుజన లందరూ ఏకం కావాలనే ఆ సంకల్పంతోనే నేడు ఆదివారం మిర్యాలగూడలో జరగ బోయే బీసీ గర్జనకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు

విద్యా సమస్యలపై నిరంతర పోరాటాలు : బీఆర్ఎస్వి

నవ తెలంగాణ - జోగులాంబ



విద్యా సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. అయిజ మండల కేంద్రంలో శనివారం బీఆర్ ఎస్వి ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలన్నారు.అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి డీఎస్సీ అభ్యర్థులను నిండా ముంచాడన్నారు.విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఏమైంద న్నారు? గురుకులాల్లో మౌలిక వసతులను గాలికి వదిలేశాన్నారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 10 పాసయితే రూ.10,000, ఇంటర్ పాసయితే రూ.150,00, డిగ్రీ పాసయితే రూ.25000, పీజీ పాసయితే రూ.50,000,మరియు పీహెచ్డీ పాసయితే రూ.5 లక్షలు ఇస్తామన్నారు వాటి సంగతి ఏమైందన్నారు? ప్రతి మండలంలో ఇంటర్నెట్ స్కూల్ నిర్మిస్తామన్నారు దాని సంగతేమైందని డిమాండ్ ప్రశ్నించారు.జాబ్ కాలండర్ అన్నారు అది జోకు క్యాలెండర్ గా ఉంది దాంట్లో పస లేదన్నారు.పై హామీలను నెరవేర్చే వరకు, ఇచ్చేవరకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ ఎస్వి నాయకులు గడ్డం భరత్ బాబు, ఖజావలి, సోమశేఖర్ నాయుడు, మత్తాలి మరియు రాజు, మైబు, ఏలీయా పరుశరాముడు, రామ్ కుమార్, రవితేజ, ఖాజా, మధు ప్రవీణ్, రవి, ప్రకాష్, రంజిత్, విజయ సూర్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నదిలో చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



అలంపూర్ మండల పరిధిలోని గొందిమల్ల గ్రామ సమీపంలోని కృష్ణా నదిలో శనివారం ఎమ్మెల్యే విజయుడు వదిలారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారిణి షకీలా భాను, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం వెంటనే ఆపాలి

- ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టి న ఇథనాల్ పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. శనివారం పరిశ్రమ నిర్మాణ స్థలాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ బృందంతో కలిసి పరిశీలించారు. అక్కడ పంట పొలాలను మరియు రైతులను పెద్ద ధన్వాడ గ్రామస్తులను కలిసి వారితో మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం రాజోలి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ స్థానికంగా ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజమాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైనది కాదని కనీసం గ్రామపంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని తెలిపారు. 27 ఎకరాలు భూమి పరిశ్రమ కోసం సేకరించామని చెబుతున్న యాజమాన్యం కేవలం 6 ఎకరాల 29 గుంటలకు మాత్రమే నాలా పర్మిషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ దగ్గర తీసుకున్నారని తెలిపారు.పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని ఆ భూమిలో దళితులంతా సాగులో ఉన్నారని పంటలు వేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని, అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపుకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే వచ్చే ఇబ్బందులు ధ్వనికాలుష్యం, వాయు కాలుష్యం, నీటి కాలుష్యం వీటివల్ల వచ్చే దుష్పరిణామాలు ఆరోగ్య సమస్యలు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం ప్రజలను విస్మరించి కేవలం పెట్టుబడిదారులకు న్యాయం చేయడం కోసమే గతప్రభుత్వ వైఖరి ఉన్నట్లుగా అర్థమవుతుందని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని తుంగభద్ర నది నీళ్ల కాలుష్యం అవుతాయని రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, చిన్న తాండ్రపాడు, నౌరోజీ క్యాంపు తదితర గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పార్లపల్లి దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థితులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తల్లి పెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ మరోవైపు స్థానికంగా అదే పార్టీకి సంబంధించిన నాయకులు పరిశ్రమను వ్యతిరేకిస్తున్నామంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని అన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి. వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, రాజు, పరంజ్యోతి, రమేష్, రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న సమస్య తలెత్తకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం, సన్న రకం ధన్యం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని సూచించారు. జిల్లాలో రైస్ మిల్లర్లతాలు, తేమ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసినందున, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరం మేరకు ఇంటర్మీడియట్ గోడౌన్ లను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో రైతులకు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, డి సి ఓ ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ, డిఆర్డిఓ శాఖల సహాయ అధికారులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాలను రూపొందించే లక్ష్యంతో పని చేస్తున్నాం

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి నూతన విధానాలను రూపొందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్‌పర్సన్ ఆకునూరి మురళి అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తొ కలిసి మండల విద్యా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక స్థాయి నుండి 6 నుంచి 12 తరగతుల వరకు ఇంగ్లీష్ లేదా తెలుగు మీడియం పాఠశాలలను నడపడానికి అధికారుల నుండి సలహాలు కోరారు. ఈ సందర్భంగా అధికారులు తమ సూచనలు అందించగా, చైర్‌పర్సన్ వాటిపై స్పందించారు. మౌలిక వసతులు, రవాణా సదుపాయాలతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందించాల్సిన అవసరాన్ని చైర్‌పర్సన్ ముఖ్యంగా ప్రస్తావించారు.అలాగే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్యార్థుల అభివృద్ధికి విద్యా వ్యవస్థను జాగ్రత్తగా పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, పిల్లలకు చదువుపై ఆసక్తి కలిగించే విధంగా వాటిని అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థుల కోసం తీసుకున్న ఈ విధానాలు, సలహాలను ప్రభుత్వానికి అందజేసి అమలు చేసే విధంగా కృషి చేస్తున్నానారు.జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లా డుతూ, జిల్లాలో అక్షరాస్యతను పెంచడానికి కృషి చేస్తామని అన్నారు. ఉత్తమ విద్యార్థులను తయారు చేయడంలో ఈ చర్చ సానుకూల మార్పులు తీసుకు రావాలన్న ఉద్దేశంతో నిర్వహించబడిందని అన్నారు. ఈరోజు విద్యార్థులు, ఉపా ధ్యాయులు, పెద్దవారందరూ తమ అభిప్రాయాలు తెలిపారు. విద్యా అభివృద్ధికి కొత్త ఆలోచనలు వస్తే తమ దృష్టికి తీసుకొస్తామన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు జోష్న శివారెడ్డి, చారకొండ వెంకటేష్, విశ్వేశ్వరయ్య,డిఈఓ రవీందర్, ఎం.బి ఫౌండేషన్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, మండల విద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ కి వినతి
- బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం జరిగిన జోగులాంబ గద్వాల జిల్లా ప్రాంతానికి సంబంధించిన విద్యా వ్యవస్థ గురించి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ ముందు జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య పలు విషయాలను ప్రస్తావించారు.నడిగడ్డ ప్రాంతాన్ని గత 60 ఏళ్ల నుంచి పాలకులు విద్యకు దూరం చేయడం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ విద్యా సంస్థలు నెల కల్పకపోవడం బాధాకరమన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ఈ నడిగడ్డ ప్రాంతం విద్యాపరంగా చాలా వెనుకబడి ఉందన్నారు.ఈ ప్రాంతంలో ఉపాధ్యాయుల ల కొరత ఉందన్నారు.ప్రతి మండలంలో ఉన్నటువంటి పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడం వలన విద్యార్థులకు విద్యను అందించలేక పోతున్నారన్నారు.ప్రతి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు.ఐజ, గట్టు, అలంపూర్ మండలాల్లో డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలన్నారు.నడిగడ్డ ప్రాంతంలో విద్య కోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు.ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి రవాణా వ్యవస్థను కల్పించాలి. బీఈడీ, టీటీసీ కళాశాలు, మోడల్ స్కూల్స్, నవోదయ స్కూల్స్ ను కేంద్ర విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు.నడిగడ్డలో విద్యా అవకాశాల కోసం ఐటీ సంస్థలను తీసుకురావాలన్నారు.నడిగడలో అగ్రికల్చర్, ఫిషరీస్ కళాశాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్య కమిషన్ ముందు డిమాండ్ చేశారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకురావాలి



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన విద్యా పబ్లిక్ హియరింగ్‌కు విచ్చేసిన తెలంగాణ విద్యా కమీషన్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళికి టీపీసీసీ గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియాకో ఆర్డినేటర్ ధరూర్ రవి వినతి పత్రంలో కోరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడమే కాకుండా పూర్తిగా ప్రైవేటు విద్యకు భరోసాగా నిలిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన ప్రభుత్వ పాఠశాలలో సరైన తరగతి గదులు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురౌతూన్నారని తెలిపారు. శిథిలా వస్థలో ఉన్న పాఠ శాల భవనాలను పునర్నిర్మాణం చేసి,నాణ్యమైన విద్య,నాణ్యత భోజనం అందజే యాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక పూర్వ విద్యా నర్సరీ, ఎల్. కేజి.మరి యు యు,కేజి విద్యను అమలు చేయాలని,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలలో,గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, విద్య వ్యవ స్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చేందుకు గాను,నడిగడ్డ ప్రాంతంలో విద్యా కేంద్రాల అభివృద్ధికై ప్రత్యేక నిధులు మంజూరుకై ప్రభుత్వం కృషి చేయా లని విద్యా కమీషన్ చైర్మన్ అకునూరి మురళి ని సోషల్ మీడియాకో ఆర్డినేటర్ ధరూర్ రవి,యువ నాయకులు బంగీ నవీన్,జంబయ్య కోరాడు.

పాగుంట వెంకన్న సన్నిధిలో గొంగళ్ళ రంజిత్ కుమార్



నవతెలంగాణ - ధరూర్

కె. టి.దొడ్డి: మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఉదయం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ మరియు ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్‌లి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ఈఓ పురెందర్ కుమార్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ నడగడ్డ ప్రజలు, రైతులు సుఖశాంతులతో వర్ధిల్లాలని పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కె.టి. దొడ్డి మండల నాయకులు సుభాష్, వెంకటేష్, రంగస్వామి,సామియేల్, పేపర్ స్వామి, వన్నప్ప, రేనప్ప,భీమన్ గౌడ్,గజేంద్ర, రామాంజి,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, మల్దకల్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

చిత్తు కాగితలతో ఇందువాసి పాఠశాలలు



నవతెలంగాణ - గట్టు

ఎక్కడ చూసినా పాఠశాల ఆవరణంలో చిత్తు కాగితాలు చెత్తాచెదారం కనిపిస్తున్నాయి ఇది ఎక్కడంటే గట్టు మండల పరిధిలోని ఇందువాసి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో చోటు చేసుకుంది ఇందువాసి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల తో పాటు జిల్లా పరిషత్ పాఠశాల రెండు ఒకటే కాంపౌండ్ ఆవరణంలో పాఠశాలలున్నాయి పాఠశాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 287 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు వారితోపాటు ప్రాథమిక పాఠశాలలో కూడా 320 మంది పైన విద్యార్థులు ఉన్నారు కానీ ఇక్కడ ఇక్కడ చూసిన చెత్తాచెదారం చిత్తు కాగితాలు ఎటు చూసినా కనిపిస్తున్నాయి కానీ పాఠశాల ఆవరణంలో స్లీపర్ ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే వాళ్ల కేవలం తరగతి గదిలో మాత్రమే ఉడిచి చేతులు దులిపేసు కుంటున్నారు కనుక చెత్తాచెదారం చిత్తుకాగితాలు ఉండిపోయే పరిస్థితి ఉంది కానీ ఇక్కడ పేరుకుపోయి ఉన్నది కానీ దీన్ని ఆవరణం లోని ఉరిచేటోలు లేక ఎక్కడ చెప్తే అక్కడ పేరు తప్పే ఉన్నది కనుక ఉన్నత అధికారులు స్పందించి గ్రామం లోని ఉన్న మల్టీపర్పస్ కింద పని చేసే మహిళలను పాఠశాల ఆవరణలో కనీసం వారానికి రెండో లేక మూడు సార్లు కంపౌండ్ ఆవరణంలోని కసువు ఓడిస్తే మంచి ఉంటుందని విద్యార్థులతో పాటు విద్యార్థులకు తల్లిదండ్రులు అంటున్నారు కనుక పంచాయతీ కార్యదర్శి ఒకసారి దృష్టి పాఠశాల వైపు పెట్టాలని విద్యార్థి తల్లిదండ్రులు అంటున్నారు కనుక వారానికి ఒక రెండు సార్లు కానీ మూడుసార్లు కానీ కాంపౌండ్ హాల్లోని శుభ్రం చేస్తే బాగుంటుందని ప్రజలు,విద్యార్థులు అన్నారు.

విద్యు షాక్‌తో యువకుడు మృతి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



మేకల మేతకోసం చెట్టెక్కిన యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన గద్వాల మండలం గుంటుపల్లి గ్రామ సమీ పంలో శనివారం చోటుచేసుకున్నది. గద్వాల మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు (17) చెట్టుపై కొమ్మలు విరుస్తూ చెట్టు పైన ఉన్న హై టెన్షన్ కరెంట్ వైర్లని గమనించక పోవడంతో షాక్ తగిలి యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.